ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- గొల్లపల్లి మండలంలో ప్రజా ఆశీర్వాద సభ

గొల్లపల్లి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్, తదితరులు

గొల్లపల్లి, మే 10: లోక్‌సభ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో పంటలు ఎండిపోయి 200 మంది రైతులు, ఉపాధి కోల్పోయి 60 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గత డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి మాట మార్చి ఆగస్టు 15న చేస్తానన్నారు. హామీల అమలుపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎస్సీలకు నాలుగు రిజర్వ్‌డ్ స్థానాలుంటే అందులో మూడు స్థానాల్లో ఒకే కుటుంబానికి చెందిన వారు అధికారంలో ఉండాల్నా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ మంత్రి రాజేశంగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రమణారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

పెగడపల్లి, మే 10: ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తున్నదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గంలో మంత్రిగా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ బరిలో ఆగర్భ శ్రీమంతుడైన గడ్డం వంశీతో భూగర్భ గని కార్మికుడినైన తాను బరిలో ఉన్నానని, సేవ చేసే వారిని గుర్తించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశంగౌడ్, విండో చైర్మన్లు వోరుగంటి రమణారావు, మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గంగాధర్, నాయకులు సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, నరేందర్‌రెడ్డి, ఆనందం, కరుణాకర్‌రావు, స్వామి, రాజేశ్వర్‌రావు, రాజిరెడ్డి, రహీం, ఆంజనేయులు, సంతోష్, నర్సింహారెడ్డి, ప్రవీణ్‌రావు, లోకేశ్, తిరుపతి, రాజశేఖర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, షకీల్, గంగాధర్, రవీందర్, విజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్/ధర్మపురి, మే 10: భూగర్భ గని కార్మికుడినైన తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు. ధర్మపురి, వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో ఆయన కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థికి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారానికి వస్తున్న తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లా ల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ కునమల్ల లక్ష్మి, ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు రమణారావు, చల్లూరి రాంచందర్, సింహాచలం జగన్, జుపాక కుమార్, పత్తిపాక వెంకటేశ్, మూగల సత్యం, పెద్దూరి భరత్, ముల్కల్ల గంగారాం, గోలి రత్నాకర్, గూడ రాంరెడ్డి, గాజుల మల్లేశం, మారం జలేందర్‌రెడ్డి, ఏలేటి కృష్ణారెడ్డి, పడిదం నారాయణ, రాజమ్మ, కొప్పుల సురేశ్, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- ఐదు నెలలకే ఆగమాగం అవుతున్నరు
- కేసీఆర్ పదేళ్ల పాలనను చూసి ప్రపంచ దేశాలు హర్షించాయి
- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

కోనాపూర్-పోచంపేట ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, మే 10: అబద్ధపు హామీలతో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలోని మోతీనగర్‌లో తడిసిన ధాన్యాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. సారంగాపూర్ మండలం కోనాపూర్-పోచంపేట చెరువు కట్ట వద్ద ఉపాధి కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, బట్టపల్లి, పోతారం, సారంగాపూర్, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కలిసి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదు నెలలకే కాంగ్రెస్ సర్కారు ఆగమాగం అవుతున్నదని, పదేళ్ల కేసీఆర్ పాలనను చూసి ప్రపంచ దేశాలు హర్షించాయని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో పేదలను కడుపులో పెట్టుకుని చూసుకున్నారని, రైతాంగానికి అండగా నిలిచారని తెలిపారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు. హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ కుమారుడు కార్తీక్, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, నాయకులు నారపాక రమేశ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రాంచంద్రం గౌడ్, మధుకుమార్, మైపాల్ రెడ్డి, రమణారావు, సుధాకర్ రావు, రామారావు, సంతోష్, సుమన్ గౌడ్, రాజు, మల్లేశ్, లక్ష్మీరాజం, రాజేశం, లింగారెడ్డి, గంగారెడ్డి, రవి, రమేశ్, జగన్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రాయికల్, మే 10: మండలంలోని కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ స్వప్న భర్త వెంకటేశ్వర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం



కోరుట్ల: కోరుట్లలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల/ఇబ్రహీంపట్నం, మే 10: బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. కోరుట్ల పట్టణంతో పాటు ఇబ్రహీంపట్నం మండలం కోమటికొండాపూర్, కేశాపూర్, కోజన్‌కొత్తూర్, ఎర్దండి, బర్దిపూర్, మూలరాంపూర్‌లో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మండలాధ్యక్షులు దరిశెట్టి రాజేశ్, దశరథ్‌రెడ్డి, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు అన్వర్, అతిక్, అమేర్, అశోక్, రాజేశం, రహీం పాషా, ఆనంద్, మురళి, కృష్ణంరాజు, నరేశ్, నేమూరి సత్యనారాయణ, కంఠం రమేశ్, జగన్‌రావు, కొప్పుల శ్రీనివాస్, దాసరి రాజన్న, శేఖర్, సాగర్, పోశెట్టి, భూమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మండలంలో..

మల్లాపూర్, మే 10: మండలంలోని వేంపల్లి, వెంకట్రావుపేట, రేగుంట గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పసుపు బోర్డు ఎక్కడ ఉందో ఎంపీ అర్వింద్ ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని, సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లు విమర్శించారు. బాజిరెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో ప్రచారం

కోరుట్ల: ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, మే 10:నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరారు. పట్టణంలో శుక్రవారం ఆయన ప్లంబర్ల సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యేను ప్లంబర్ల సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. సంఘం నాయకులు అబ్దుల్ జావీద్, అలీమొద్దీన్, ఫయాజ్, మహేందర్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల/కోరుట్ల రూరల్, మే 10: కోరుట్ల పట్టణంలోని ఐబీ రోడ్డు, కాల్వగడ్డ జామా మసీద్, ఈద్గా మసీద్ వద్ద, మండలంలోని సర్వరాజ్‌పూర్, సంగెం, నాగులపేట గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దరిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్, ఆర్బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీరాజం, నగేశ్, అతిక్, అన్వర్, అమేర్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల, మే 10: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం ఆయన ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లపై ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్‌లను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రపర్చాలన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు తిరిగి వెళ్లేలా చూడాలన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు దిన పత్రికల్లో జారీ చేసే ప్రకటనలకు తప్పనిసరిగా జిల్లా ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తీసుకోవాలన్నారు. పోలింగ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద సిబ్బందికి వసతులు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ దివాకర, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం తహసీల్దార్ సాదాబ్ ముఖీం, తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గెలుపునకు కృషి చేయాలి

రాయికల్: బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, మే 10: నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. రాయికల్ మండలం అల్లీపూర్, అయోధ్య, ఉప్పుమడుగు గ్రామాల్లో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించాలన్నారు. అలాగే, రాయికల్ పట్టణంతో పాటు కుమ్మరిపల్లి, అల్లీపూర్ గ్రామాల్లో బాజిరెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

జగిత్యాల రూరల్ మండలంలో..

జగిత్యాల రూరల్, మే 10: మండలంలోని ఒడ్డెరకాలనీ, అంతర్గాం, లక్ష్మీపూర్ గ్రామాల్లో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాజీ మంత్రి రాజేశం గౌడ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఆలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఇదే చివరి ఎన్నికలని సానుభూతి కోసం ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీలు శ్రీనివాస్, సునీత, లక్ష్మణ్, నాయకులు కార్తీక్, నక్కల రవీందర్ రెడ్డి, నారాయణ, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, స్వామిరెడ్డి, మల్లేశం, పురిపాటి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా చింత శైలజ, D/o. రాజనర్సు, W/o. కొమ్మిడి సంపత్ కుమార్, R/o. హన్మాన్‌వాడ, జగిత్యాల టౌన్ & జిల్లా గారు జగిత్యాల టౌన్‌లోని హనుమాన్‌వాడలో సర్వే నెం. 47, విస్తీర్ణం 260.50 చ॥గ॥లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తం నాన్లయిట్ "LIC Housing Finance Ltd" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ చింత శైలజ గారు ఇట్టి ప్లాటును ఆరె నాగరాజు, S/o. దుబ్బరాజు, R/o. హన్మాన్‌వాడ, జగిత్యాల టౌన్ గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 2528/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింక డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ సేలడీడ్ నెం. 4449/2016 మరియు రిజిష్టర్డ్ గిఫ్టుడీడ్ నెం. 5345/2015 గలవి పోయినవని చింత శైలజ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజులపై గాని లేదా పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో LIC Housing Finance Ltd బ్రాంచ్ గారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- సాన చంద్రమోహన్ అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

★I, PALLIKONDA SOUNDARYA, R/o. 1-106/9, KUMMARIPELLI, RAIKAL, JAGITYAL, TS. Changed My Name As ALUGOTTU PAVANI W/o. ALUGOTTU RAJASHEKAR
NT-327821

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

జగిత్యాల రూరల్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత

కోరుట్ల: అంబేద్కర్ నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల రూరల్/సారంగాపూర్/కోరుట్ల, మే 10: జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్, హస్నాబాద్, ధరూర్, రూరల్ మండల ధర్మారం గ్రామాల్లో శుక్రవారం నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రచారం చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, ఎంపీటీసీ లక్ష్మీశంకర్, మండల కో ఆప్షన్ సభ్యుడు కుదుబొద్దీన్, మాజీ సర్పంచులు గొడిసెల గంగాధర్ గౌడ్, ప్రభాకర్, లక్ష్మణ్ రావు, సత్యనారాయణ గౌడ్, మమత, సతీశ్, మాజీ ఉప సర్పంచ్ నారాయణ, నాయకులు గిద్దె రాజు, వెంకటేశ్, మల్లయ్య, సుగుణాకర్ రావు, రత్నాకర్ రావు, సురేందర్ రావు, నాగరాజు, వెంకట్రాజం, భీంరావు, బత్తుల శ్రీధర్, దేవయ్య, మాద శంకరయ్య, గోనెల బక్కన్న, తక్కరి మల్లేశ్, ఆది రాజన్న, ఆది వెంకటేశ్, శంకర్, పత్తిపాక తిరుపతి, ధనేశ్వర్ రావు, బీ శంకర్, బుర్ర నరేశ్, బుర్ర అనిల్ పాల్గొన్నారు.

సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేశ్, శీలం రమేశ్, గంగాధర్, రాంచంద్రం గౌడ్, మధుకుమార్, మైపాల్ రెడ్డి, సంతోష్, అశోక్, ఏ గంగారెడ్డి, గంగారెడ్డి, తిరుపతి, గంగాధర్, తేలు రాజు, రాజేశం, లక్ష్మీరాజం, రాజేందర్, శ్రీనివాస్, లింగారెడ్డి, రమేశ్, రవి, జగన్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో నాయకులు సురేందర్, కృష్ణంరాజు, వాసిక్, లక్ష్మీనారాయణ, మహేశ్, ఆనంద్, అతిక్, తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం

మల్యాల: ముత్యంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్యాల/మేడిపల్లి/కొడిమ్యాల, మే 10: మల్యాల, మేడిపల్లి, భీమారం, కొడిమ్యాల మండలాల్లో శుక్రవారం కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశాయి. ఈ కార్యక్రమాల్లో మేడిపల్లి జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, పల్లి అర్జున్, కొడిమ్యాల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, ముదిరాజ్ సంఘ సభ్యులు రాజేందర్, జంగిలి రవి, పిట్టల లక్ష్మీరాజం, పల్లి ధర్మయ్య, నాయకులు కిషన్, కృష్ణ, గడ్డం లక్ష్మారెడ్డి, కొత్తూరి స్వామి, మొగిలిపాలెం రమేశ్, గాదె మల్లేశం, అనిల్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

జగిత్యాల కలెక్టరేట్, మే 10: పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్‌సుందర్, అంబడి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, మే 10: బీర్‌పూర్ గ్రామ పంచాయతీ కార్మికుడు పూడూరి రవి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఇక్కడ కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, తదితరులున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఇబ్రహీంపట్నం,మే 10: మండల కేంద్రంతో పాటు ఎర్దండి, బండలింగాపూర్ గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్ఐ అనిల్‌ను ఆదేశించారు.

లోక్‌సభ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

జగిత్యాల కలెక్టరేట్, మే 10: జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులతో కలిసి పని చేస్తున్నామన్నారు. 2247 మంది పోలీసులు, కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 927 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 120 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి నగదు రూ. 2,32,53,310, రూ. 14,43,015 విలువైన 2,769 లీటర్ల మద్యం, రూ. 67.45 లక్షల విలువైన ఇతర సామగ్రి, రూ. 90 లక్షల విలువైన బంగారం, రూ. 3.95 లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 612 మందిని బైండోవర్ చేశామని, 246 మందికి నాన్ బెయిలబుల్ వారంట్లు జారీ చేశామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విషయంలో ఆరు కేసులు నమోదు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీలు వినోద్‌కుమార్, భీంరావు, డీఎస్పీ రఘుచందర్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీలతోనే